# కోరుట్ల పోలీసు ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం...

### ముఖ్య అతిథిగా డిఎస్పి అట్లూరి రాములు








కోరుట్ల మార్చి 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెండవ సబ్ ఇన్స్పెక్టర్ పి రామచంద్రం ఆధ్వర్యంలో బుధవారం శాంతి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డివిజన్ పోలీస్ అధికారి అడ్డూరి రాములు విచ్చేశారు ఇట్టి మీటింగ్ రంజాన్ సంబంధిత అంశాలు ప్రధానంగా మసీదు ప్రాంతాలలో కెమెరాలు అమర్చాలని కోరారు వాట్సాప్ ల ద్వారా మతానికి సంబంధించిన ఏదైనా సందేశం గ్రూపులో షేర్ చేయకూడదని గ్రూప్ అడ్మిన్ పై చర్యలు తీసుకోబడతాయన్నారు మీకు ఏదైనా సందేహం ఉంటే పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ఏఐఎంఐఎం అధ్యక్షులు ఎంఏ రఫీ సెక్రటరీ అబ్దుల్ వాజిద్ కురుట్ల మసీదు అధ్యక్షులు ఇమామ్లు వివిధ రాజకీయ పార్టీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ పబ్లిక్ పరీక్ష కేంద్రాలను పరిశీలన

### జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

జగిత్యాల మార్చి 05 (వుదయం ప్రతినిధి) బుధవారం జగిత్యాల పట్టణంలోని అల్ఫోర్స్ జూనియర్ కాలేజి ఎస్ కె ఎన్ ఆర్ ఉమెన్స్ కళాశాల శ్రీచైతన్య జూనియర్ కాలేజీ ఎన్ఎస్వి జూనియర్ కాలేజీ లో జరుగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల సెంటర్ లను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు జిల్లాలో మొత్తం విద్యార్థులు 14,450 మంది ఇంటర్ పరీక్షలు రాస్తున్నారని వీరి కోసం 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పరీక్ష కేంద్రాల పరిసరాలు ప్రాంతాలలో బి ఎన్ ఏస్ యాక్ట్ (144) సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు ఒక నిమిషం ఆలస్యాన్ని తాజాగా 5 నిమిషాలు సడలిస్తూ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందనీ తెలిపారు ఇంటర్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు ఈ





కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు ఇంటర్మీడియట్ అధికారి నారాయణ ఎమ్మార్ రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలికను వెంటపడి వేదించి ఆత్మహత్యకు కరమైన నిందితుడు...

### నిందితునికి మూడు సంవత్సరాల జైలు శిక్ష 3 వేల రూపాయల జరిమానా

జగిత్యాల మార్చి 05 (వుదయం ప్రతినిధి) ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించి మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష 3000 రూపాయల జరిమాన విధించారు పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన నిందితుడు ఎట్టెం రవి (22) అనే వ్యక్తి మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వేదించగా మనస్తాపానికి గురైన సదురు బాలిక పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది ఈ ఘటనలో నిందితుడిపై పెగడపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కే శ్వేత కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టుకు ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా సాక్ష్యులను విచారించిన న్యాయమూర్తి నీలిమ బుధవారం నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష 3 వేల రూపాయల జరిమాన విదిస్తూ తీర్పునిచ్చారు ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలిసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా నిందితులకు శిక్షలు పడేలా చేస్తారని సూచించారు పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ కోర్ట్ కానిస్టేబుల్ సాగర్ సిఎంఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు

# నేరాల నియంత్రణలో నిందితులను పట్టుకోవడంలో జాగిలాల పాత్ర కీలకం...

### జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

జగిత్యాల మార్చి 05 (వుదయం ప్రతినిధి) నేర నిరోధక చర్యల్లో జిల్లా పోలీస్ జాగిలాల పని తీరు ప్రశంసనీయమని జిల్లా సూపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు పోలీస్ జగిలాలు (పోలీస్ డాగ్స్) నేర పరిశోధన భద్రతా చర్యలు మాదకద్రవ్యాల నియంత్రణ విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని శిక్షణా సామర్థ్యం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నారని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు జిల్లా పోలీస్ పరేడ్ మైదానం దగ్గర పోలీస్ జగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ప్రారంభించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ జాగిలాలకు ఇంతకు ముందు ఏస్ ఆర్ ఏస్ పి క్వార్టర్స్ లో ఉండేది అక్కడ సరైన వసతులు లేవని జిల్లా ఎస్పీ మా యొక్క దృష్టికి తీసుకురావడం జరిగిందని వీటికి శాశ్వతంగా గదులను కేటాయించాలని ఉద్దేశంతో వీటిని ప్రారంభించడం జరిగిందన్నారు జగిలాలు నేరాల నిరోధం విచారణ భద్రతాపరమైన చర్యల్లో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి వీటి అధిక సామర్థ్యం విశ్వసనీయత ప్రత్యేక శిక్షణ కారణంగా పోలీస్ వారికి ఎంతగానో సహాయపడతాయని తెలిపారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని హత్యలు దోపిడీలు దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం సంఘ విద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయన్నారు మాదకద్రవ్యాలు (డ్రగ్స్) బాంబులు (ఎక్స్ప్లోజివ్స్) ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయిని జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో ఆధారాల సేకరణలో వీటి వని తీరు ప్రశంసనీయమైనదన్నారు పోలీస్ జగిలాలకు అధునాతన శిక్షణ వైద్య సంరక్షణ తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆరు జగిలాలు ఉన్నాయని వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారని వెల్లడించారు ఈ సందర్భంగా పోలీస్ జాగిలాల కోసం గదులను ఏర్పాటుకు సహాయం చేసిన జిల్లా కలెక్టర్ కి ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు శిక్షణ సమయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్ ను సాధించిన డాగ్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి మెడల్ ను ప్రధానం చేశారు ఈకార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు డిఎస్పి లు రఘు చందర్ రాములు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ డిసిఆర్బి ఎస్పి ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్ శ్రీధర్ ఆర్ ఏస్ ఐ లు డాగ్స్ హాండ్లర్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# ప్రగతినగర్ బిజెపి ప్రధాన కార్యదర్శిగా మదన్ మోహన్ గౌడ్...



కుత్బుల్లాపూర్, మార్చి 2,(వుదయం ప్రతినిధి ),భారతీయ జనతా పార్టీ ఇటీవల జరిగిన సంస్థగత ఎన్నికలలో ప్రగతినగర్ అధ్యక్షులుగా నరేంద్ర చౌదరి ని నియమించిన సంగతి తెలిసిందే. సంస్థగతంగా నిర్మాణంలో భాగంగా ప్రధాన కార్యదర్శి బాధ్యతలను క్రమశిక్షణ, నిబద్ధత నిస్వార్ధ సేవలను పరిశీలించి సీనియర్ నాయకుడు మదన్ మోహన్ గౌడ్ ను ప్రగతినగర్ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ప్రగతి నగర్ బీజేపీ పార్టీ అధ్యక్షులు నరేంద్ర చౌదరి తెలిపారు. నియామక పత్రాన్ని జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ చంద్రమౌళి సమక్షంలో అందజేసారు. నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మదన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, ఈ విధంగా నన్ను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిందని పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలుపుతూ పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నల్లమోతు నరేష్, సత్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన కోరుట్ల ఎస్సై



కోరుట్ల మార్చి 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం ఏసీబీ దాడులు నిర్వహించారు కోరుట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సై ఫ్రీగా విధులు నిర్వహిస్తున్న శంకర్ 5000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డట్టు సమాచారం పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

# కోరుట్ల సబ్ స్టేషన్ లో జాతీయ లైన్ మెన్ దివాస్ వేడుకలు...



కోరుట్ల మార్చి 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ టౌన్ 1 విద్యుత్ కార్యాలయంలో తేదీ 4 3 2025 మంగళవారం జాతీయ లైన్ మెన్ దివాస్ రోజును పురస్కరించుకొని రాత్రి విద్యుత్ ఉద్యోగులందరికీ సన్మానం చేశారు ఈసందర్భంగా లైన్ మెన్ దివాస్ యొక్క ప్రాముఖ్యతను చర్చించుకోవడం జరిగింది ఈ కార్యక్రమాల్లో టౌన్ ఏడీఈ ఆంజనేయ రావు ఏఈ శ్యామ్ రావు సబ్ ఇంజనీర్ శశిధర్ లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రావు నారాయణ లైన్ మెన్ వేణుగోపాల్ రెడ్డి శ్రీనివాస్ అసిస్టెంట్ లైన్ మెన్ రమేష్ కిరణ్ గంగారాం తిరుపతి ప్రశాంత్ అన్మనెడ్ రవి గణేష్ విద్యుత్ కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

బెల్లంపల్లి, మార్చి5 (వుదయం ప్రతినిధి)తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేచిని గ్రామానికి చెందిన ఆడే భీమ్ రావ్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు .ఆయన కథనం ప్రకారం మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన పెరుగు రాజయ్య (57) తేదీ 02.03.25 రోజున ఐబి నుండి నయారా పెట్రోల్ బంకు వైపు వస్తుండగా రేచిని గ్రామానికి చెందిన భీమ్రావు అనే వ్యక్తి రాంగ్ రూట్లో మోటార్ బైక్ పై వస్తూ అతి జాగ్రత్తగా అతివేగంతో మోటర్ వాహనం నడుపుతూ ఎదురుగా వస్తున్న రాజయ్య బైక్ ని డికొట్టడం జరిగింది .ఆ సమయంలో రాజయ్యకు బలమైన తీవ్ర గాయాలు కావడంతో వెంటనే స్థానికులు అంబులెన్స్ లో బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించడం జరిగిందని మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల నుండి నిమ్స్ హాస్పిటల్ కు కుటుంబ సభ్యులు తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ 05.05.25 బుధవారం ఉదయం తెల్లవారుజామున రాజయ్య మరణించడం జరిగిందని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన అడే భీమ్రావ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# సైబర్ నేరాల సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి...

జగిత్యాల మార్చి 05 (వుదయం ప్రతినిధి) సైబర్ నేరాలు సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు జిల్లా సూపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు యువతకు ప్రజలకు సైబర్ భద్రత సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ డివి రంగారెడ్డి అన్నారు అందులో బాగంగా బుధవారం నలంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైం షీ టీం పై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ జాబ్ ఫ్రాడ్ సైబెర్ స్లేవరీ సైబర్ స్టాల్కింగ్ ఏపికె ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు అదేవిధంగా వాట్సప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి ఈకార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి



అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు అదే విదంగా మహిళలు హక్కులు రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పని చేస్తుందన్నారు విద్యార్థినులను వేధింపులకు గురి చేసిన ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో కళాశాలలో బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు అదే విధంగా షీ టీం పని విధానం పొక్సో ఆక్ట్ ఈవిటిజింగ్ ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు ఈ అవగాహన కార్యక్రమంలో షి టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సైబర్ క్రైమ్ ఎస్ఐ దినేష్ నలంధ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువత నైపుణ్య శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి...

### ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలి..

### మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు

కోరుట్ల మార్చి 05 (వుదయం ప్రతినిధి) ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట్ గ్రామంలోని టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో బ్యాంకింగ్ సోలార్ ఏసి టెక్నీషియన్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు రాయికల్ మండలంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ కోర్సులైన హోమ్ ఎయిడ్ హెల్త్ నర్సింగ్ ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ టైలరింగ్ బ్యూటిషన్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి యువకులకు బుధవారం మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు ప్రస్తుతం పలు కోర్సుల్లో ఉపాధి శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతతో ముచ్చటించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మండలంలో యువత కోసం నైపుణ్య



అభివృద్ధి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి సంబంధించిన సంస్థలు ముందుకు వచ్చి ఎంతోమంది పేద యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యతను పెంచి ఉద్యోగ అవకాశాలు అందించాలని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలన్నారు గిరిజన గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు నైపుణ్య కేంద్రాలు కల్పించే శిక్షణను అందిపుచ్చుకొని అభివృద్ధిని సాధించాలని భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలను ఈ శిక్షణ కేంద్రాలకు కల్పిస్తామని సూచించారు ఈకార్యక్రమంలో టాటా స్ట్రైవ్ ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ వేణుగోపాల్ రెడ్డి సతీష్ కుమార్ రాజశేఖర్ జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి మొయ్య మహేష్ ప్రతిమ ఫౌండేషన్ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్ ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఇన్చార్జి ఏఎం రాజు రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు రాజారెడ్డి రఘుపతి శ్యామల విజయ తదితరులు పాల్గొన్నారు

# కరాటే లో ప్రతిభ కనబర్చిన గౌతమ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



కోరుట్ల మార్చి 05 (వుదయం ప్రతినిధి) కొరక పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కరాటే తైక్ వాండోలో అండర్ 29 55 కేజీలో హూమ్ సే తైక్ వాండోలో కాజా సుబానోద్దీన్ (9వ తరగతి) అంబటి నిత్విక్శ్వర్ (5వ తరగతి) జిల్లా స్థాయిలో గోల్డ్ సిల్వర్ మెడల్స్ ను కాజా అసిరుద్దీన్ అంబటి హితేశ్వ అండర్ 26 22 కేజీ లో జిల్లాస్థాయిలో సిల్వర్ మండలం సాధించారు బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో గౌతమ్ ఉన్నత పాఠశాలల వ్యవస్థాపకులు కరస్పాండెంట్ ఎంఏ గాఫార్ పాల్గొని కరాటే లో మెడల్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ గఫార్ మాట్లాడుతూ కరాటే వంటి క్రీడలు నేటి రోజులలో బాల బాలికలకు ఎంతో అవసరమని స్వీయ రక్షణ కొరకు అందరు నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదని క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా ఉపయోగపడతాయని వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ గఫార్ ప్రెసిడెంట్ ఎంఏ కీజర్ జాయింట్ సెక్రటరీ ఎంఏ అప్రోచ్ ప్రిన్సిపాల్ గోపి మారసి క్రిస్టియన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కార్మికులకు కనీస వేతనం రూ.26,000/- నిర్ణయించాలి...

: ఎం చంద్రశేఖర్

సిఐటియు జిల్లా నాయకులు



కుత్బుల్లాపూర్, మార్చి 5,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కార్మికుల సమస్యలు ఎన్నిసార్లు విన్నవించిన అపరిష్కృతంగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. మున్సిపల్ కమిషనర్ ఎండి సాబీర్ అలీ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్, యూనియన్ ఉపాధ్యక్షులు పి. పెంటయ్య మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు నెల మొదటి తేదీ ఇస్తామని అనేకసార్లు వాగ్దానం చేసిన అమలు కావడం లేదని, వేతనాలు పనిచేసిన అన్ని రోజులకు వేతనం పూర్తిగా రావట్లేదని వేతనంలో కోతలు విధిస్తున్నారని వాటిని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. వారాంతపు సెలవులు నాలుగు రోజులు అమలు చేయడం లేదని, కార్మికులతో నాలుగు ఆదివారాలు పనిచేయించుకుంటున్నారని, కనీస వేతనం రూ.26000/-ఇవ్వాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలని కోరారు.డ్రైవర్లుగా సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు రూ.19500/- జీతం ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగ శేషు, సత్యనారాయణ, జైపాల్, చెన్నయ్య, మనీ, వెంకటమ్మ, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణం లో రంజాన్ పండుగను జరుపుకుందాం....

## శాంతి కమిటీ సభ్యులు..... జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ మార్చి 05(వుదయం ప్రతినిధి): శాంతియుత వాతావరణం లో, ప్రశాంతంగా, సోదర భావంతో ఈ సంవత్సరం రంజాన్ పండుగను జరుపుకుందామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన "శాంతి కమిటీ" సమావేశంలో ఆమె మాట్లాడుతూ..... గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా రంజాన్ సందర్భంగా పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనుకోకుండా విద్యుత్తు సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కరించేందుకుగాను ఒక క్విక్ రెస్పాన్స్ టీమ్ వాహనం ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ ఎస్ ఈ వెంకటేశ్వర్లును ఆదేశించారు. నల్గొండ పట్టణంతో పాటు, ముఖ్యమైన పట్టణాలలో మసీదులు, ప్రార్థన స్థలాలు, రహదారులపై పరిశుభ్రత లోపించకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. విలీన గ్రామాలలో పారిశుధ్యాన్ని జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షించాలని చెప్పారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎక్కడ బెల్ట్ షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించగా, రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రత్యేకంగా తెల్ల కార్డుదారులకు ఇచ్చే రేషన్ విషయంలో గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే శాంతి భద్రతాలను జిల్లా ఎస్పీ పర్యవేక్షిస్తారని చెప్పారు. రంజాన్ రోజున పాల వినియోగం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల పాలు ఎక్కువగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు కోరగా, డైరీ డెవలప్మెంట్ కు లేఖ రాయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే తిను బండారాల షాపులు షాపుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నంబర్ కు కాల్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసాన్ని దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడం జరుగుతుందని, గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాత్రి సమయంలో షాపుల నిర్వహణ సమయంలో ఎలాంటి మార్పు ఉండదని, పోలీస్ తరఫున ఇందుకు సహకారం ఇస్తామని, ప్రకాశం బజార్లో సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఫుట్ పాత్ వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా రాత్రిపూట పోలీస్ ద్వారా నాకబంది నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ఎవరైనా కావాలని అపోహలు, అలజడులు సృష్టించడానికి ప్రయత్నిస్తే అటువంటి వారిని ముందే గుర్తించి బైండోవర్ చేస్తామని తెలిపారు. మత సామరస్యానికి సంబంధించి వచ్చే పుకార్లను ఎట్టి పరిస్థితులలో నమ్మొద్దని, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, బందోబస్తు విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. కాగా శాంతి కమిటీ సభ్యులు గోలిమదుసూధన్ రెడ్డి, కాజా గౌస్ మొహిద్దిన్, సలీం, రఫీక్, షౌరయ్య తదితరులు మాట్లాడుతూ తాగునీరు, విద్యుత్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, శాంతిభద్రతల విషయంలో జిల్లా అంతా పెట్రోలింగ్ నిర్వహించాలని, రంజాన్ పండుగ జరిగే మార్చి 31 న ఎక్కువ మొత్తంలో సమూహాలు వెళ్లే అవకాశం ఉన్నందున పెట్రోలింగ్ పెంచాలని కోరారు. ఏవైనా సమస్యలను తెలియజేసేందుకు ఒక కంప్లైంట్ సెల్ ఏర్పాటు చేయాలని, ఎల్పిజి గ్యాస్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఫుట్ పాత్ పై వ్యాపారం చేసుకునే వారికి సమయాన్ని పెంచాలని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మకుండా చర్యలు తీసుకోవాలని, మసీదుల వద్ద నమాజు సమయంలో ప్రశాంతంగా ఉండేలా చూడాలని, సీసీ కెమెరాల నిఘా ఉంచాలని, రేషన్ కార్డు పై ప్రత్యేకంగా గోధుమలు, చక్కర ఇవ్వాలని, ఆయా మసీదుల వద్ద హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ఇమామ్ లు, మొజంల బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి తదితరులు మాట్లాడుతూ శానిటేషన్, తాగునీరు, విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, రంజాన్ సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు, శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## బాపునగర్ లో సీసీ రోడ్ల ఏర్పాటుకు శంకుస్థాపన...



కుత్బుల్లాపూర్, మార్చి 5,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పరిధిలోని బాపునగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి రూ. 24,50,000/- మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య, ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్, మల్లికార్జున్ రావు, బాపు నగర్ కాలనీ అధ్యక్షులు జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులు ఎండీ జాకీర్, రాధాకృష్ణ, ఖయుమ్, ప్రదీప్, రాజు గౌడ్, ఏ -బ్లాక్ ప్రధాన కార్యదర్శి అశ్విని, డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత, జ్యోతి, లత, సంగీత, మమత, హైమావతి రెడ్డి, సంగమ్మ, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ సంస్థల్లోనే పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు గుర్తించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ మార్చి 05(వుదయం ప్రతినిధి): మే 4న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ సంస్థల్లోనే పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారుల ఆదేశించారు. ఇందుకుగాను నల్గొండ పట్టణంలో ఆయా ప్రభుత్వ ఆ కళాశాలలు, పాఠశాలలను పరిశీలించాల్సిందిగా ఆమె ఆదేశించారు. నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల ఏర్పాటు విషయమై బుధవారం ఆమె తన చాంబర్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సంవత్సరం ప్రభుత్వ సంస్థల్లోనే నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. కాగా నల్గొండ జిల్లా నుండి సుమారు 2800 వరకు అభ్యర్థులు నీట్ పరీక్షలు రాసే అవకాశం ఉంది. ఇందుకు అవసరమయ్యే పరీక్ష కేంద్రాలను గుర్తించి ఆ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాల్సిందిగా జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి, నీట్ ప్రవేశ పరీక్ష నోడల్ అధికారి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, డీఈఓ బిక్షపతి, డిఎస్పి రమేష్, ఇతర అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## మాజీ ఎంపీపీ గోపాగని సారయ్య ఆర్థిక సహాయం





పెద్దపల్లి జిల్లా: ఫిబ్రవరి, 5, (వుదయం) ప్రతినిధి: కాల్వ శ్రీరాంపూర్, : ఇప్పలపల్లి గ్రామానికి చెందిన చీపెల్లి చంద్రశేఖర్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని మాజీ ఎంపీపీ గోపాగని సారయ్య దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదాస్ సతీష్, జిల్లాల శ్రీను, జిల్లాల ప్రభాకర్, షేర్ల కుమార్, దెయ్యాల రాజ్ కుమార్, జింక ఎల్.ఎస్, మెరుగైన కుమార్, అల్లంల రవితేజతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

-స్వామివారి కల్యాణ వేదిక వద్ద ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్





ధర్మపురి మార్చి05(వుదయం విలేకరి):ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ నెల 10,వ తేదీ నుండి 22,వరకు జరిగే బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పై కలెక్టర్ స్వయంగా అధికారులతో కలిసి గోదావరి నది గాట్లను భక్తులకు స్నానమాచరించే పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నది తీరాన భక్తులకు ఇబ్బంది కలగకుండా లైట్స్, చలువ పందిళ్ల ఏర్పాటు చేయాలని,మహిళలకు డ్రెస్ చేంజ్ రూములు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్ , ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు .ఆలయ ప్రాంగణం ఆలయ పరిసరాలలో నిత్యం శానిటేషన్ నిర్వహించాలని తెలిపారు. నూతనంగా ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రతిపాదించిన శ్రీ మఠం లో 4 ఎకరాల ఖాలి స్థలంలో స్వామి వారి కళ్యాణానికి ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.శ్రీ వారి కళ్యాణానికి కోసం దేవాలయ శాఖ అనుమతి తో కళ్యాణ వేదిక వద్ద కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.గత ఏడాది భక్తులు సుమారు 3లక్షల వరకు వచ్చారని ఈ సారి ఇంకో 10 శాతం భక్తులు పెరిగే అవకాశం ఉన్నందున సుమారు 4లక్షల వరకు వచ్చే అవకాశం ఉన్నందున కావాల్సిన అన్ని ఏర్పాట్లులను సిద్దం చేయాలని ఆయా శాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం ధర్మపురి మున్సిపల్ కార్యాలయంను అకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులను, దరఖాస్తులను పరిశీలించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిశీలించి, ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ఎంతమంది ప్రాసెస్ చేయబడ్డది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటి గురించి రివ్యూ తీసుకున్నారు. ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. ఎంత మంది ఇంటి పన్ను చెల్లింపు చేసేవారు ఉన్నారు, వివరాలను ఆరా తీశారు. కచ్చితంగా 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికా రులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారి నారాయణ, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఇ,డిప్యూటీ తహశీల్దార్ సుమన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని తొలగించడం బాధాకరం



ముధోల్ మార్చి5, (వుదయం ప్రతినిధి) బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని గిరిజన శక్తి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాథోడ్ రామనాథ్, నిర్మల్ జిల్లా బంజారా జాక్, సామాజిక చైతన్యకరుడు జాదవ్ విశ్వనాథ్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని లోయపల్లి తండాలో గుర్తు తెలియని దుండగులు శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని అన్యాయంగా ధ్వంసం చేయడం సరికాదన్నారు. అదే స్థలంలో మళ్లీ విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోతే లంబాడీ సమాజం అంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామనిన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవలాల్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమైన విషయమని అన్నారు. లంబాడీ సమాజం ఆత్మగౌరవాన్ని కాపాడేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



వెల్దండ మార్చ్ 5 వు దయం (ప్రతినిధి) మండల పరిధిలోని తిమ్మినోని పల్లి చెందిన సాయమ్మ మృతి చెందింది.

సమాచారం తెలుసుకున్న గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గండికోట రాజు మృతురాలు అంత్యక్రియలో పాల్గొని కుటుంబాన్ని పరామర్శించి 5000 ఆర్థిక సాయం అందజేశారు మూడు వేల రూపాయలు ఉప్పల ట్రస్టు నుంచి 2000 రూపాయలు గండికోట రాజు మొత్తం 5000 ఆర్థిక సాయం అందజేశారు క బిఆర్ఎస్ యువ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గోలసుల దొంగలపై, మిస్సింగ్ బ్యాగుల పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై సి హెచ్ రవికుమార్.



నర్సంపేట వుదయం ప్రతినిధి మార్చి 5.నర్సంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నర్సంపేట పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సి హెచ్ రవికుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు చైన్ స్నాకింగ్, మరియు బ్యాగుల దొంగతనం, చిన్నపిల్లల అపహరణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలను జాగ్రత్తపరిచినారు. అలాగే భద్రత విషయంలో ప్రజలను జాగ్రత్తపరిచినారు. గజాలను జాగ్రత్త పరుస్తూ తనిఖీలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎండి యాకూబ్ పాషా, సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్, కల్చరల్ ప్రోగ్రాంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్

హుస్నాబాద్, మార్చి 5(ఏ.ఎం.ఎస్): హుస్నాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో బుధవారం స్పోర్ట్స్, కల్చరల్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి పాల్గొన్నారు. అనంతరం వారు పిల్లలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏంఇఓ మనీల, సింగిల్ విండో చైర్మన్ బొల్లి శెట్టి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

